క్లుప్తంగా

ఇళ్ల నిర్మాణాల పరిశీలన



ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిటౌన్: పట్టణంలోని ఆర్డీటీ కాలనీలో ఇళ్ల నిర్మాణాలను శుక్రవారం ఎమ్మెల్యే తనయుడు, యువనేత కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కాంట్రాక్టర్‌తో మాట్లాడుతూ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నాయకులు అంబటి రామక్రిష్ణారెడ్డి, ఆలూరు రామేశ్వరెడ్డి, నాగేశ్వరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఖబరస్థాన్ సమస్య పరిష్కరించండి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న ముస్లింలు

తాడిపత్రి: పెద్దవడుగూరులో ఖబరస్థాన్ సమస్య పరిష్కరించాలని ముస్లింలు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని కోరారు. ఈమేరకు వారు శుక్రవారం పట్టణంలో ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సర్వే నంబర్ 484 ఎఫ్‌లోని 2.85 ఎకరాల స్థలాన్ని ఖబర్‌స్థాన్ కోసం గతంలో కేటాయించారన్నారు. ఇటీవల అందులో ఉన్న ముళ్లపొదలు తొలగించేందుకు వెళ్లగా అంగన్‌వాడీ కార్యకర్త అరుణ, ఆమె భర్త సత్యనారాయణ అడ్డుపడ్డారన్నారు. ఖబరస్థాన్‌లో పనులు చేపట్టేలా చూడాలని కోరారు.

కృష్ణా బోర్డు కార్యాలయం కర్నూలులో ఏర్పాటు చేయాలి

గుంతకల్లు రూరల్: కృష్ణా బోర్డు కార్యాలయాన్ని కర్నూలులో ఏర్పాటు చేయాలని, కృష్ణా జలాల పంపిణీపై విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని వైఎస్సార్‌సీపీ రైతు విభాగం నేత టీసీ నారాయణ రెడ్డి కోరారు. ఈమేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. కేంద్రం కృష్ణా జలాల పునఃపంపిణీపై గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. బచావత్ అవార్డు ప్రకారం ఆంధ్రాకు 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు కేటాయించినట్లు గుర్తు చేశారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించిన విద్యార్థులు

శింగనమల: విద్యార్థులు క్రీడల్లో రాణించాలని ఎంఈఓ నరసింహరాజు అన్నారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇటీవల కర్నూలులో జరిగిన రాష్ట్రస్థాయి అండర్–17 విభాగం వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో ద్వితీయ స్థానం, పల్నాడు జిల్లా నరసరావుపేటలో జరిగిన అండర్–14 విభాగం డిస్కత్రోలో గెలుపొందారు. పార్వతీపురం మన్యంలో జరిగిన ఆర్చరీ రాష్ట్ర స్థాయి పోటీల్లో హాసిని, నిహారిక, దీపిక, సుస్మిత, యోగేంద్ర, అశోక్, గోవర్ధన్ రెడ్డి ప్రతిభచాటారు. శుక్రవారం పాఠశాలలో విద్యార్థులను ఎంఈఓలు నరసింహరాజు, శివప్రసాద్, హెచ్ఎం సుజాతమ్మ, పీడీ నంద కుమార్ అభినందించారు.

కేసు నమోదు

యాడికి: అధిక లోడుతో వెళ్తున్న వాహనాలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పరిమితికి మించి ప్రయాణిస్తున్న రెండు ఆటోలతో పాటు కట్టెలు తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసి కేసు నమోదు చేశామన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం



పబ్లిక్ కొళాయిలను పరిశీలిస్తున్న వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి

గుంతకల్లుటౌన్: పట్టణంలోని దోనిముక్కల రోడ్డు సుంకులమ్మ గుడి ఎదురుగా ఉన్న కాలనీవాసులకు తాగునీటి సమస్య పరిష్కారమైంది. వారం రోజుల క్రితం కాలనీవాసులు తనీటి సమస్యను ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ భవాని దృష్టికి తీసుకెళ్లారు. వీరి సూచనల మేరకు మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి ఈఎల్ఎస్ఆర్ ట్యాంక్ నుంచి పైప్‌లైన్ ఇంటర్ కనెక్షన్ ద్వారా 11 పబ్లిక్ కొళాయిలను ఏర్పాటు చేయించారు. శుక్రవారం సాయంత్రం మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి, కమిషనర్ మల్లికార్జున, ఎంఈ గురుప్పయాదవ్‌తో కలసి కాలనీలో పర్యటించారు. ఇచ్చిన మాట ప్రకారమే కొళాయిలను వేయించామని, త్వరలోనే దోనిముక్కల రోడ్డులో నీటి సమస్య పరిష్కారానికి శాశ్వత చర్యలు చేపడతామని వారు వెల్లడించారు.

జోరుగా 'వై ఏపీ నీడ్స్ జగన్'

సాక్షి నెట్‌వర్క్: తాడిపత్రి, శింగనమల, గుంతకల్లు నియోజకవర్గాల్లో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జోరుగా సాగింది. తాడిపత్రి సీపీఐ కాలనీ, రూరల్‌లోని వెంకటరెడ్డిపల్లి, యల్లనూరు మండలం దంతలపల్లి, గుంతకల్లులోని 9, 27 వార్డులు, గుంతకల్లు మండలం నెలగొండ, యాడికి మండలం లక్ష్ముంపల్లె, గార్లదిన్నె మండలం యర్లగుంట్ల,నార్పల మండలం నాయనపల్లి సచివాలయాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు సంక్షేమ బోర్డులు ఆవిష్కరించారు. ఇంటింటికీ తిరిగి సంక్షేమ లబ్ధిని వివరించారు.



తాడపత్రి సీపీఐ కాలనీలో మా నమ్మకం నువ్వే జగన్ కిట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం



గుంతకల్లు మండలం నెలగొండలో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం



గుంతకల్లు 27వ వార్డులో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్ భవాని



యాడికి మండలం లక్షుంపల్లెలో వలంటీర్లకు కిట్లు అందిస్తున్న నాయకులు



నార్పల మండలం నాయనపల్లిలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం

చెత్త సేకరణ సక్రమంగా జరగాలి

గుంతకల్లుటౌన్: పట్టణంలో ఇంటింటా చెత్త సేకరణ క్రమంగా జరిగేలా చూడాలని క్లాప్ సూపర్‌వైజర్లు, ఆటోడ్రైవర్లకు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున సూచించారు. శుక్రవారం ఉదయం ఎస్‌జేపీ హైస్కూల్ మున్సిపల్ వాటర్ ట్యాంక్ వద్ద రెడ్డి ఎంటర్‌ప్రైజెస్ సిబ్బంది, ఆటోడ్రైవర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. వేతనాల కోసం పలువురు క్లాప్ డ్రైవర్లు విధులకు హాజరుకాకుండా దీక్షలకు దిగడంతో ఇంటింటా చెత్తసేకరణ అస్తవ్యస్తంగా మారిందని కమిషనర్ సదరు ఏజెన్సీ నిర్వాహకులపై అసహనం వ్యక్తం చేశారు. ఇకపై క్రమంగా చెత్తసేకరణ జరిగేలా చూడాలని కమిషనర్ వారిని ఆదేశించారు. అనంతరం ఆయన తిమ్మాపురం వద్దనున్న పాత పంప్ హౌస్ దగ్గర జరుగుతున్న జంగిల్ క్లియరెన్స్ పనులను ఎంఈ గురప్పయాదవ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ఏఈ హరిక్రిష్ణతో కలిసి పరిశీలించారు. త్వరితగతిన పనులను పూర్తి చేయించాలన్నారు.



క్లాప్ సూపర్‌వైజర్లు, ఏజెన్సీ సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్ మల్లికార్జున

గేట్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు డాక్టరేట్



షావలిని అభినందిస్తున్న దృశ్యం

గుత్తి: గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఈసీఈ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న షావలికి అనంతపురం జేఎన్‌టీయూ శుక్రవారం డాక్టరేట్(పీహెచ్‌డీ) ప్రదానం చేసింది. షావలి జేఎన్‌టీయూలో డిడక్షన్ ఆఫ్ కప్లింగ్ ట్రాన్సిషన్స్ బై యూజింగ్ డిఫరెంట్ ఎన్కోడింగ్ టెక్నిక్స్ ఇన్ వీఎల్ఎస్ఐ సర్క్యూట్ అనే అంశంపై పరిశోధనలు చేశారు. శుక్వారం షావలిని గేట్స్ కరస్పాండెంట్ వీకే పద్మావతమ్మ, ప్రిన్సిపాల్ సురయ, ఏఓ ఇంతియాజ్ బాషా అభినందించారు.

'టిడ్కో లబ్ధిదారులతో జేసీ ఇల్లు ముట్టడిస్తాం

తాడిపత్రిటౌన్: జేసీ ప్రభాకర్‌రెడ్డి మతిలేని రాజకీయాలు చేస్తున్నాడని, టిడ్కో ఇళ్ల లబ్ధిదారులతో ఆయన ఇంటినే ముట్టడిస్తామని చింతల వెంకటరమణస్వామి ఆలయ చైర్మన్ కందిగోపుల మురళీప్రసాద్‌రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జనవరిలో టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించేందుకు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సిద్ధంగా ఉన్నారన్నారు. మొన్న జరిగిన వైఎస్సార్‌సీపీ బస్సుయాత్రకు తాడిపత్రి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. దీంతో జేసీ సోదరులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారన్నారు. 40 ఏళ్ల జేసీ కుటుంబానికి రాజకీయ పదవులను ఇచ్చి వారి అభివృద్ధికి పాటు పడిన తాడిపత్రి ప్రజలను కష్టాలు పాలుజేస్తూ తాడిపత్రిలో జరిగే ప్రతి అభివృద్ధి పనిని అడ్డుకుంటున్నారన్నారు. గత ప్రభుత్వంలో లబ్ధిదారులతో రూ.2100 కట్టించుకొని టిడ్కో ఇళ్లు ఎందుకు ఇవ్వలేదో చెప్పాలన్నారు. తాడిపత్రిలో కాలేజీకి ప్రహరీ నిర్మిస్తుంటే రాత్రికి రాత్రి ధ్వంసం చేశారన్నారు. వంద పడకల ఆస్పత్రి, ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్, ఆర్డీటీ ఇళ్ల నిర్మాణాలను అడ్డుకుంటున్న సంగతి తాడిపత్రి ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ సారి ఎన్నికల్లో నువ్వు లేదా నీ కుమారుడు నిలబడినా ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి నియోజకవర్గంలో ప్రతి ఇంటిని 10 సార్లు చుట్టివచ్చి వారి బాగోగులు, సమస్యలు తెలుసుకుంటూ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్నాడన్నారు. నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఏటా వందల సంఖ్యలో సీఎం రిలీఫ్‌ఫండ్ సాయం అందించిన ఘనత తమదన్నారు. వక్ఫ్‌బోర్డ్ సెక్రటరీ బాబా, విద్యార్థి విభాగం నేత కేశవరెడ్డి తున్నారు.



మాట్లాడుతున్న కందిగోపుల మురళీప్రసాద్‌రెడ్డి

'ఆడుదాం.. ఆంధ్రా' జయప్రదం చేద్దాం

శింగనమల: ఈనెల 15 నుంచి ప్రారంభం కానున్న ఆడుదాం–ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని తహసీల్దార్ ఈశ్వరమ్మ తెలిపారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామ సచివాలయం, మండల, నియోజకవర్గ , జిల్లా, రాష్ట్ర స్థాయిలో 50 రోజులు పాటు కార్యక్రమం కొనసాగుతుందన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్రికెట్ తదితర పోటీలు నిర్వహిస్తామన్నారు. అధికారులు సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీఓ నిర్మలాకుమారి, ఎంఈఓలు నరసింహరాజు, శివప్రసాద్, పీడీ, పీఈటీలు, సచివాలయ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ ఈశ్వరమ్మ

15 నుంచి 'ఆడుదాం ఆంధ్రా'

బుక్కరాయసముద్రం: ఈ నెల 15 నుంచి 20 వరకు గ్రామ సచివాలయాల్లో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ తేజోత్స్న శుక్రవారం తెలిపారు. 15 నుంచి 60 ఏళ్లలోపు వారందరూ కబడ్డీ, ఖోఖో, క్రికెట్, వాలీబాల్ పోటీలకు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

ముస్లింలకు జగనన్న పెద్దపీట

తాడిపత్రిటౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తన పాలనలో ముస్లింలకు పెద్దపీట వేశారని వైఎస్సార్‌సీపీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మొఘల్ సైపుల్లా బేగ్, వక్ఫ్‌బోర్డ్ జిల్లా అధ్యక్షుడు కాగజ్‌ఘర్ రిజ్వాన్ అన్నారు. పట్టణంలోని రోజా మసీద్‌లో శుక్రవారం పట్టణ కన్వీనర్ జావీద్‌ఖాద్రీ ఆధ్వర్యంలో హర్ దిల్‌మే వైఎస్సార్..హమ్ సబ్ జగన్‌కే సాత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగున్నరేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముస్లింల సంక్షేమానికి వెచ్చించిన నిధులను గణాంకాల రూపంలో వివరించారు. సామాజికంగా ఆర్థికంగా, రాజకీయంగా ఇస్తున్న ప్రాధాన్యతను తెలియజేశారు. మసీదు పెద్దలతో పాటు నాయకులు జాకీర్, గోరా, హాజీ, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.



మసీదులో కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజా శేయస్సు కోసమే ధర్మప్రచార వారోత్సవాలు

నార్పల: ప్రజా శ్రేయస్సు కోసమే రాష్ట్ర ప్రభుత్వం ధర్మ ప్రచార వారోత్సవాలను నిర్వహిస్తుందని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. ధర్మ ప్రచార వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం గూగూడు గ్రామంలో వెలసిన పెద్దమ్మ తల్లికి కుంకుమార్చన జరిగింది. ముందుగా ఆమె కుళ్లాయిస్వామి, ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. అనంతరం పెద్దమ్మ తల్లికి కుంకుమార్చన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సౌభాగ్యం కోసం, సనాతన ధర్మ ప్రచారం కోసం ప్రసిద్ధ ఆలయాల్లో వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ నిట్టూరు రఘునాథ్‌రెడ్డి, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ, ఎంపీపీ నాగేశ్వరావు, సర్పంచు రమణకుమారి, ఎంపీటీసీ రాజారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మిద్దె కుళ్లాయప్ప, కో ఆప్షన్ షాబీరా, ఆలయ కమిటీ చైర్మన్ శివశంకర్‌రెడ్డి ,ధర్మకర్త ఆదినాయణ, ఈఓ శోభ తదితరులు పాల్గొన్నారు.



కుంకుమార్చనలో పాల్గొన్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

గ్రంథాలయాల అభివృద్ధికి చర్యలు



గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించిన ఎంపీ తలారి రంగయ్య, ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ

నార్పల: గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ఎంపీ తలారి రంగయ్య, ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, జెడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. శుక్రవారం వారు మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన గ్రంథాయ భవనాన్ని ప్రారంభించారు. మండల కేంద్రంలో గ్రంథాలయ సమస్యను ఎమ్మెల్యే ఎంపీ రంగయ్య దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన దాదాపు రూ.25 లక్షలు మంజూరు చేసి భవన నిర్మాణం పూర్తయ్యేలా చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎందరినో ఉన్నతులుగా తీర్చిదిద్దే సరస్వతి నిలయాలు గ్రంథాలయాలన్నారు. వీటి విలువ తెలుసుకున్న ముఖ్యమంత్రి జగనన్న గ్రంథాలయ వ్యవస్థను పటిష్టపరిచాడన్నారు. విద్యార్థులు, యువత పూర్తి స్థాయిలో వీటిని సద్వినియోగం పెంచుకోవాలని సూచించారు. ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలన్నారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలకు వచ్చి పుస్తక పఠనం ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ఉమామోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలన్నారు. జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు అనంతపురం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి, సర్పంచు మస్నీల సుప్రియ,ఎంపీపీ నాగేశ్వరావు, జిలా అధికార ప్రతినిధి మిద్దె కుళ్లాయప్ప, ఎంపీటీసీ జానగాని వెంకటరమణమ్మ, ఉప సర్పంచు గవ్వల శ్రీరాములు, అగ్రిబోర్డు డైరెక్టర్ అమీర్, కాంట్రాక్టర్ ఎంఎస్ నాయుడు, నాయకులు గోపాల్, శివయ్య, నాగరాజు, మోహన్,శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో జోరుగా పింఛన్ల పంపిణీ

యాడికి: మండలంలో శుక్రవారం వేకువ జామున నుంచే పింఛన్ల పంపిణీ జోరుగా సాగింది. మండల వ్యాప్తంగా 7955 పింఛన్లు ఉండగా 6035 పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీఓ లక్ష్మీనారాయణ తెలిపారు. ఉదయాన్నే పింఛన్లు అందడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

గుత్తి రూరల్: మండలంలో శుక్రవారం పింఛన్ల పంపిణీ సజావుగా సాగింది. వేకువజామున 5 గంటల సమయంలో అబ్బేదొడ్డిలో వలంటీర్ అన్వేష్, వైఎస్సార్‌సీపీ నేత లక్ష్మీకాంతరెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న కుళ్లాయప్ప అనే వృద్ధుడికి పింఛన్ అందజేసి గుత్తి ఆసుపత్రిలో చేర్చారు. మండలంలో తొలిరోజు 6,117 మందికిగాను 4,492 మందికి పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీఓ చిట్రా శ్రీనివాసులు తెలిపారు.



యాడికిలో పింఛన్ అందిస్తున్న దృశ్యం

ఎయిడ్స్‌ను సమూలంగా నిర్మూలిద్దాం

గుంతకల్లుటౌన్: ఎయిడ్స్ మహమ్మారిని సమూలంగా నిర్మూలిద్దామని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరిప్రసాద్ తెలిపారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ప్రగతి మైత్రీ మహిళా సంఘం ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఎయిడ్స్ బారిన పడిన వారిపై వివక్ష చూపకుండా వారిని ఆదరించాలని సూచించారు. ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, మైత్రీ సిబ్బంది ఎయిడ్స్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. అనంతరం ఎన్‌టీఆర్ సర్కిల్‌లో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. మైత్రీ ప్రాజెక్టు మేనేజర్ రమేష్, జేవీవీ రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్, హెల్త్ సూపర్‌వైజర్ గ్రేస్ పద్మలత, ఐసీటీసీ, డీఎస్ఆర్‌సీ, పీపీటీసీ కౌన్సిలర్స్ ప్రసాద్, పీరానాయక్, సుమలత, రాజమ్మ, కిరణ్, కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు. అలాగే పద్మావతి శ్రీనివాస ఆయుష్ కాలేజీ విద్యార్థులు, సిబ్బందిని పట్టణంలో ఎయిడ్స్‌పై అవగాహనా ర్యాలీ నిర్వహించారు.

తాడిపత్రి అర్బన్: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. నంద్యాల రోడ్డులోని మాస్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యాలయం వద్ద జడ్జి చంద్రశేఖర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నేత ఫయాజ్‌బాషా, కమిషనర్ జి.రవి, అర్బన్ సీఐ హమీద్‌ఖాన్ తదితరులు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ నంద్యాల రోడ్డు మీదుగా అశోక్ పిల్లర్ వరకు చేరుకుంది. అక్కడ విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు.

గార్లదిన్నె: ఎయిడ్స్ బారిన పడకుండా ఉండాలంటే ఏబీసీ సూత్రాన్ని పాటించాలని డాక్టర్ గౌతమి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రం గార్లదిన్నెలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వ ర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవంపై వైద్యసిబ్బంది ర్యాలీ చేశారు. సీహెచ్ఓ లోకనాథ్, ఆరోగ్య విస్తరణ అధికారి నాగేశ్వరయ్య, పీహెచ్ఎన్ అరుణ, సూపర్‌వైజర్లు సూర్యకళ, గాయత్రి, కృష్ణమోహన్ పాల్గొన్నారు.

గుత్తి: గుత్తిలో శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవంపై హ్యాండ్స్ ఆధ్వర్యంలో భారీ అవగాహన ర్యాలీ చేపట్టారు. స్థానిక ప్రభుత్వాసుపత్రి వద్ద జూనియర్ సివిల్ జడ్జి దీప్తి, మెడికల్ ఆఫీసర్ విష్ణుమూర్తి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. అనంతరం ఎన్టీఆర్ సర్కిల్లో మానవ హారం నిర్వహించారు. ఎయిడ్స్‌కు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. హ్యాండ్స్ మేనేజర్ రమేష్, డాక్టర్ ఎల్లారాముడు, న్యాయవాది కుమార్, ఎంఈఏలు సందీప్, కవిత, కృష్ణవేణి, షంషాద్ తదితరులు పాల్గొన్నారు.

యాడికి: ఎయిడ్స్‌కు నివారణే ఒక్కటే మార్గమని యాడికి ప్రభుత్వ వైద్యాధికారులు శ్రీరామ్‌కుమార్, పరమేశ్వర్ అన్నారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో శుక్రవారం వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలతో కలిసి మండలకేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అంతకు మునుపు వైద్యులు వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.



గుంతకల్లులో ర్యాలీ ప్రారంభిస్తున్న డాక్టర్ హరిప్రసాద్



తాడపత్రిలో జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న జడ్జి చంద్రశేఖర్‌రెడ్డి

వృద్ధుడి ఆత్మహత్య

పామిడి: కాలాపురంలో ఓ వృద్ధుడు శుక్రవారం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాలు..గ్రామానికి చెందిన సుంకన్న(65) కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతున్నాడు. ఆయనకు కుటుంబసభ్యులు అప్పులు చేసి వైద్యం చేయించినా వ్యాధి నయం కాలేదు. దీనికి తోడు భార్య నాగలక్ష్మి సైతం అనారోగ్యంతో మంచాన పడింది. మానసిక వేదనకు గురైన సుంకన్న ఇంట్లో ఎవరూ లేని సమయంలో దులానికి ఉరేసుకున్నాడు. మృతుడి భార్యతోపాటు ఇద్దరు కుమారులున్నారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

పనులు నాణ్యతతో చేయించండి



మాట్లాడుతున్న ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి

గుత్తి: అంగన్‌వాడీ కేంద్రాల మరమ్మతు పనులు నాణ్యతతో చేయించాలని ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి, సమగ్ర శిక్ష ఏపీసీ వరప్రసాద్ అంగన్‌వాడీ సిబ్బందికి సూచించారు. శుకవ్రాం పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో శుక్రవారం నాడు–నేడుపై కార్యక్రమంపై అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఇంజనీర్లకు శిక్షణ ఇచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నాడు–నేడు పథకం కింద గుత్తి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో 85 అంగన్‌వాడీ కేంద్రాల మరమ్మతుకు రూ. 90 లక్షలకుపైగా నిధులు మంజూరయ్యాయన్నారు. మరమ్మతు పనులను చాలా నాణ్యతగా చేయించాలన్నారు. సీడీపీఓ డిల్లీశ్వరి, ఏసీడీపీఓ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం

పెద్దవడుగూరు: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తాము పని చేస్తున్నామని ఎంపీ తలారి రంగయ్య పేర్కొన్నారు. శుక్రవారం సి.రామరాజుపల్లికి చెందిన మైనార్టీ నాయకులు, గ్రామస్తులు ఎంపీని ఆయన నివాసంలో కలిశారు. ఈసందర్భంగా గ్రామంలోని పీర్లచావిడి శిథిలావస్థకు చేరుకుందని ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో మరమ్మతు కోసం రూ.3 లక్షలు మంజూరు చేశారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో పెద్దవడుగూరుకు చెందిన బొప్పెర్ల కృష్ణారెడ్డి పొలంలో విద్యుదాఘాతంతో మృతి చెందాడు. బాధితులు విషయాన్ని అప్పట్లో ఎంపీ దృష్టికి తీసుకెళ్లడంతో అధికారులతో మాట్లాడి రూ.5 లక్షలు మంజూరయ్యేలా చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ భాస్కర్‌రెడ్డి, నాయకులు రంగస్వామియాదవ్, వెంకటస్వామిగౌడ్ ఎంపీని ఘనంగా సన్మానించారు. నాయకులు నందకుమార్, సూర్యప్రకాష్‌రెడ్డి, శివప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నాయకులకు నిధులు మంజూరు పత్రం అందజేస్తున్న ఎంపీ రంగయ్య

పట్టు పెంపకం లాభదాయకం

బుక్కరాయసముద్రం: పట్టు పెంపకం లాభదాయకమని జిల్లా సెరికల్చర్ అధికారి ఆంజనేయులు పేరొన్నారు. రెడ్డిపల్లిలో జిల్లా పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో రైతులకు పట్టు బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సెరికల్చర్ అధికారి పట్టు సాగుకు ప్రభుత్వం షెడ్లు, పట్టు పురుగుల పెంపకంపై ప్రోత్సాహకం కల్పిస్తోందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు జయరామిరెడ్డి, సెరికల్చర్ అధికారి ఓబిలేసు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోండి

పామిడి: కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు ప్రజలకు సూచించారు. కండ్లపల్లి, సొరకాయలపేటలో శుక్రవారం పీఎం వికసిత భారత్ సంకల్పయాత్ర సభలు నిర్వహించారు. సర్పంచ్‌లు మూలి నాగేశ్వర్‌రెడ్డి, కోటంక సుజాత రామ్మోహన్‌రెడ్డి ,ఎంపీడీఓ డీ ప్రభాకర్‌నాయక్, ఈఓఆర్డీ బీవీ శశికళ తదితరులు పాల్గొన్నారు.

గార్లదిన్నె: కొప్పలకొండ, కమలాపురంలో శుక్రవారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఇన్‌చార్జ్ ఎంపీడీఓ వెంకటలక్ష్మి, ఎంపీపీ వెంకట నారాయణ, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.